క్లుప్తంగా

చలివేంద్రం ప్రారంభం



మరికల్: మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో బుధవారం విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలి వేంద్రాన్ని ఎస్ఐ మురళి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రయాణికుల దాహార్తిని తీర్చడం కోసం ఇక్కడ చలివేంద్రం ఏర్పాటుచేసిన వారిని అభినందించారు. ఇలాంటి సేవ కార్యక్రమాలను మరికల్‌లో విస్తరించాలని యువతకు సూచించారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ సభ్యులు పాల్గొన్నారు.

సమస్యాత్మక గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్

మక్తల్: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో స్థానిక పోలీస్‌స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాలైనా భూత్పూర్, రుద్రసముద్రం గ్రామాల్లో బుధవారం కేంద్రసాయుధ పోలీస్ బలగాలు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటుహక్కును వినియోగించుకోవడానికే ఈ కవాతు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ–2 ఆచారి తెలిపారు. ప్రజలకు ఎన్నికలపై అభద్రతభావం లేకుండా భరోసా కల్పిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మక్తల్ ఎస్–2 అచారి పాల్గొన్నారు.

దళితవాడలో బీజేపీ మేనిఫెస్టో పంపిణీ

నారాయణపేట రూరల్: పట్టణంలోని దళితవాడలో ఇంటింటికీ తిరిగి బీజేపీ మేనిఫెస్టోను ఆ పార్టీ నాయకులు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కృష్ణ మాట్లాడుతూ.. వికసిత్ భారతే లక్ష్యంగా బీజేపీ పనిచేస్తుందని, మోదీతోనే దేశ రక్షణ సాధ్యమవుతుందన్నారు. లక్ష్మణ్, లింగరాజు, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి యువకుడి హల్‌చల్

నారాయణపేట రూరల్: ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఓ యువకుడు మద్యం మత్తులో హల్‌చల్ సృష్టించాడు. ప్రత్యేక్ష సాక్షులు తెలిపిన వివివరాలిలా.. పట్టణానికి చెందిన ఓ యువకుడు బుధవారం మధ్యాహ్నం బైక్‌పై ఆర్టీసీ బస్టాండ్‌కు వచ్చాడు. ప్లాట్‌ఫామ్ వద్ద తన వాహనం నిలిపిన సమయంలో బస్టాండ్ శుభ్రం చేసే మహిళలు బైక్‌ను తీయాలని చెప్పారు. దీనికి ఆ యువకుడు తాగిన మైకంలో వారితో గొడవ పెట్టుకుని హల్‌చల్ చేశాడు. అక్కడే విధుల్లో ఉన్న కంట్రోలర్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఆర్టీసీ సెక్యూరిటీ పోలీసు సంఘటన స్థలానికి వచ్చి యువకుడిని మందలించే ప్రయత్నంలో మరింత రెచ్చిపోయాడు. దీంతో టౌన్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చేలోపు యువకుడి స్నేహితులు బైక్‌పై దూరంగా పంపించారు. యువకుడిని తప్పించిన వారిలో ఒకరిని ఆర్టీసీ సిబ్బంది పట్టుకుని పోలీసులకు అప్పగించినట్లు తెలుస్తుంది.

సత్యసాయి సేవలు చిరస్మరణీయం

నారాయణపేట రూరల్: భగవాన్ శ్రీసత్యసాయి సేవలు చిరస్మరణీయమని డీసీసీ మాజీ అధ్యక్షులు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కుంభం శివకుమార్‌రెడ్డి అన్నారు. స్థానిక బస్టాండ్ ఆవరణలో ప్రయాణికుల సౌకర్యార్థం సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సామాజిక సేవా దక్పథంతో ముందుకు పోవాలని, ఎండాకాలంలో దాహం తీర్చడం ఎంతో గొప్ప కార్యమని అన్నారు. బీసీ వెల్ఫేర్ అధికారి కృష్ణమాచారి, డీఎం లక్ష్మీసుధ, సీఐ అలివేలమ్మ, టీఐ–3 శ్రీశైలమ్మ, సేవా సమితి సభ్యులు మల్లికార్జున్, గోపీనాథ్‌రావు, బీవీఎస్ రెడ్డి పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ మండల విస్తృతస్థాయి సమావేశం

నర్వ: నేడు మండల కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశం మండల కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు మండల అధ్యక్షుడు చెన్నయ్యసాగర్ తెలిపారు. ఈ సమావేశం ఉదయం 9:30 గంటలకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశానికి మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి చల్లావంశీచందర్‌రెడ్డి, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ఎన్నికల ఇన్‌చార్జి ఏపీ జితేందర్ రెడ్డి, జెడ్పీచైర్‌పర్సన్ వనజమ్మ, పాలమూరు జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణమ్మ జిల్లా పార్టీ అధ్యక్షుడు ప్రశాంత్ కుమార్‌రెడ్డి హాజరవుతున్నారన్నారు. ఈ కార్యక్రమానికి మండల పార్టీ నాయకులు, ఆయా గ్రామాల కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

భార్య, అత్తపై అల్లుడి ఫిర్యాదు

అమరచింత: తన భార్య తల్లితో కలిసి తనపై దాడి చేసి గాయపరిచారంటూ అల్లుడు చెన్నారెడ్డి బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మండలంలోని చంద్రగఢ్‌కు చెందిన పారిజాత, చెన్నారెడ్డి భార్యభర్తలు. కొన్ని రోజులుగా వీరి మధ్య గొడవలు జరుగుతుండడంతో భార్య పారిజాత ఆమె తల్లితో కలిసి భర్తపై దాడి చేశారు. చెన్నారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ సురేష్ కుమార్ తెలిపారు.



పేటలో ఉత్సవ విగ్రహాలతో శోభాయాత్ర



మద్దూరులో ..



మరికల్‌లో సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న భక్తులు



కోస్గిమండలం ముక్తిపాడ్‌లో..

కనులపండువగా కల్యాణం



ధన్వాడలో గుర్రపు బండిపై పట్టువస్త్రాలను తీసుకెళ్తున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి దంపతులు



నారాయణపేటలో అర్చకుల ఆధ్వర్యంలో సీతారాములకల్యాణోత్సవం

నారాయణపేట రూరల్ : జిల్లా వ్యాప్తంగా మండలంతోపాటు వివిధ గ్రామ పంచాయతీలలో సీతారాముల కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో ఆంజనేయస్వామి అలయాల్లో భక్తుల కోలాహలం మధ్య కోదండరాముడి రథోత్సవం, బలరాముడి డోలారోహణం, పల్లకిసేవా కనులపండువగా నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. జిల్లా కేంద్రంలో వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో కాషాయ ద్వజాలతో భారీ మోటర్‌బైక్ ర్యాలీ చేపట్టారు. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లాకేంద్రంలోని బ్రాహ్మణ్‌వాడి రామాలయంలో అడిషనల్ కలెక్టర్ మయాంక్ మిత్తల్ ప్రత్యేక పూజలు చేశారు. అలాగే మండలంలోని అప్పిరెడ్డిపల్లిలో వేలమంది జనవాహిని మధ్య సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు.

కోస్గి: పట్టణంలోని శ్రీరామనామస్మరణతో మార్మోగింది. పట్టణ రామాలయంతోపాటు సమీపంలోని కర్నెకోట ఆంజనేయస్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయ కమిటీ ప్రతినిధులు చల్ల శ్రీరాములుతోపాటు పలు హిందూ సంస్థల సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

మరికల్: మండలంలో అప్పంపల్లి, తదితర గ్రామాల్లో వేదమంత్రాల మధ్య సీతారాముల కల్యాణం నిర్వహించగా ఎమ్మెల్యే పర్ణికారెడ్డి దంపతులు, ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి దంపతులు కల్యాణాన్ని తిలకించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు.

ధన్వాడ: మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద కల్యాణం నిర్వహించగా గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి ఆలయం వరకు ర్యాలీగా గుర్రపు బండిపై వెళ్లి స్వామి వారికి పట్టు వస్త్రాలను ఎమ్మెల్యే పర్ణికారెడ్డి దంపతులు సమర్పించారు. స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

మాగనూర్: మండలంలోని స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో గ్రామస్తులు సీతారాముల కల్యాణాన్ని వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి బీజేపీ పార్లమెంట్ ఇన్‌చార్జి శంకరోళ్ల రవికుమార్ హాజరై పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఊట్కూరు: మండలంలోని పలు గ్రామాల్లో శ్రీరామ నవమిని పురష్కరించుకొని బుధవారం ఆయా దేవాలయాల్లో సీతారాముల కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఉద్దం రాము, రవికుమార్, మహేష్‌గౌడ్, కృష్ణయ్య పాల్గొన్నారు.

దామరగిద్ద: మండలంలోని దామరగిద్ద, కాన్‌కుర్తి, మద్దెల్‌బీడ్ లోకూర్తి, మొగుల్‌మడ్క, వత్తుగుండ్ల తదితర అన్ని గ్రామాల్లో శ్రీరామనవమిని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.

మద్దూరు: మండల కేంద్రంలోని శ్రీరామనవమిని వేదపండితులు శాస్త్రోక్తంగా స్వామివారి కల్యాణం జరిపించారు. కార్యక్రమంలో గ్రామస్తులు రాములుగౌడ్, వెంకటప్ప, కూతల శ్రీనివాస్, వెంకటేష్‌గౌడ్, వెంకటప్ప, తిరులప్ప, నర్సింహులు, రవికుమార్‌గౌడ్, చందు, సురేష్‌గౌడ్, బ్రహ్మయ్య, శ్రీను, రాజు, దస్తప్ప, బుగ్గప్ప, నర్సింహులు, రాములు పాల్గొన్నారు.

నర్వ: మండలంలోని ఆయాగ్రామాల్లోని రామాలయాలు, ఆంజనేయస్వామి ఆలయాల్లో కల్యాణం ఎంతో కమనీయంగా జరిగింది. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

మక్తల్: పట్టణంలోని అన్ని గ్రామాలు, మండల కేంద్రాల్లో బుధవారం సీతారాముల కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయాల్లో భక్తులు పూజలు చేయగా, మధ్యాహ్నం ముత్యాల తలంబ్రాలు, వేదపండితుల వేదమంత్రోచ్చరణలు, తరలివచ్చిన భక్తజనం మధ్య స్వామివారి కల్యాణం నిర్వహించారు. అంతకుముందు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దంపతులు శ్రీ పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అలాగే స్వామివారి కల్యాణోత్సవంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పట్టు వస్త్రాలు, ముత్యాలు తలంబ్రాలులతోపాటు 30గ్రాముల బంగారం సమర్పించారు. అదేవిధంగా ఎంపీ అభ్యర్థి వంశీచందర్‌రెడ్డి దంపతులు ముత్యాలు, పట్టువస్త్రాలును అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ కూతురు సిగ్నధరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ నర్సింహాగౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పావని, మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొండయ్య, కాంగ్రెస్ నాయకుడు మాదిరెడ్డి జలంధర్‌రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ అఖిలరెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రకాంత్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గణేష్‌కుమార్, బీఆర్‌ఎస్ నాయకుడు రాజుల ఆశిరెడ్డి, రవికుమార్, మల్లికార్జున్, రాజశేఖర్‌రెడ్డి, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు చీరల సత్యనారాయణ, కౌసల్య, ప్రసన్నరెడ్డి, ఎంపీటీసీ బాల్‌రాంరెడ్డి, తాయప్ప, కోళ్ల వెంకటేష్, సాయిరెడ్డి, బాలకృష్ణారెడ్డి, భీంరెడ్డి, సత్యనారాయణ, ఆలయ ధర్మకర్త ప్రణేషకుమార్, రవీందర్, అనంపల్లి కొండయ్య, రమేష్‌రావు, ఈఓ వేదపండితులు సత్యనారాయణ, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.



కోస్గిలో..



మక్తల్‌లో ఆలయంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



దామరగిద్దలో..



ఊట్కూరులో..



మాగనూర్‌లో..



నారాయణపేట రామాలయంలో పూజలు చేస్తున్న అడిషనల్ కలెక్టర్



మక్తల్‌లో వంశీచందర్‌రెడ్డి దంపతులు, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దంపతులు



ధన్వాడ మండలం మందిపల్లిలో ..



నారాయణపేట మూలహనుమాన్ ఆలయంలో హాజరైన భక్తులు



నర్వమండలం పెద్దకడ్మూర్‌లో..



నారాయణపేట జిల్లా కేంద్రంలో మోటార్‌బైక్ ర్యాలీ..

సీఎం రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం



మరికల్‌లో చిత్రపటానికి పాలభిషేకం చేస్తున్న నాయకులు

మరికల్: ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ ఏలో మార్చేందుకు నారాయణపేట సభలో సీఎం రేవంత్ హామీ ఇవ్వడంతో బుధవారం స్థానిక చౌరస్తాలో ముదిరాజ్ యూత్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఎ రేవంత్, ఎమ్మెల్యే పర్ణికారెడ్డి చిత్ర పటాలకు పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వీరన్న సీఎం రేవంత్‌కు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. కాంగ్రెస్ నాయకులు సూర్యమోహన్, రఘుపత్తిరెడ్డి, రామకృష్ణ, హరీష్, సత్యన్న, మొగులప్ప, ఆంజనేయులు, రాజు, వినితమ్మ, కృష్ణయ్య, గోపాల్ పాల్గొన్నారు.

ధన్వాడ: ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ ఏలో మార్చేందుకు నారాయణపేట సభలో సీఎం రేవంత్ హామీ ఇవ్వడంతో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ మేరకు.. పార్టీ మండల అధ్యక్షుడు నరహరి మాట్లాడుతూ.. తెలంగాణలోనే అధిక జనాభా కల్గిన ముదిరాజ్ సామాజిక వర్గానికి న్యాయం చేసేందుకు బీసీ–ఏలోకి మార్చడంపై సంతోషం వ్యక్తం వ్యక్తం చేస్తున్నారన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు శివకుమార్, పట్టణ అధ్యక్షుడు లక్ష్మయ్యగౌడ్, సత్యారెడ్డి, రామచంద్రయ్య, లక్ష్మయ్య, బాలరాజు, రఘువీర్ పాల్గొన్నారు.

ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి



బండగొండలో కూలీలతో మాట్లాడుతున్న నాయికులు



దాసర్‌దొడ్డిలో కూలీలతో మాట్లాడుతున్న గోవిందురాజ్

నారాయణపేట రూరల్: ఉపాధిహామీలో పనిచేస్తున్న కూలీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు వెంకట్రాములు, నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని బండగొండలో బుధవారం పర్యటించారు. ఉపాధి పనులు కొనసాగుతున్న ప్రాంతాలకు వెళ్లి కూలీలతో మాట్లాడారు. జాబ్‌కార్డులు ఉన్న ప్రతి ఒక్కరికి 200రోజులు పని కల్పించాలని, రోజువారి కూలీని రూ.600కి పెంచాలని డిమాండ్ చేశారు. వేసవిలో ఎండలు మండిపోతున్న కనీస సౌకర్యాలు కల్పించలేదని, నీడ కోసం టెంట్లు, తాగునీరు అందించాలన్నారు.

మక్తల్: వేసవికాలంలో కూలీలకు మౌలిక వసతులు కల్పించాలని, రోజువారి కూలి రూ.400 నుంచి రూ.500 ఇవ్వాలని సీఐటీయూ మండల కన్వీనర్ గోవిందురాజ్ అన్నారు. బుధవారం మండలంలోని దాసర్‌దొడ్డిలో కూలీలు పనిచేసే ప్రాంతంలో సందర్శించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఒక్కరోజు 600 రూపాయాలు కూలి పెంచాలని డిమాండ్ చేశారు. వారి సమస్యలను పరిష్కరించకుంటే ఆందోళన చేపడుతామన్నారు. కార్యక్రమంలో కూలీలలు పాల్గొన్నారు.

వైభవంగా ప్రభోత్సవం



కృష్ణా: శ్రీ రామనవమి సందర్భంగా కున్సిలోని వేణుగోపాలస్వామి ప్రభోత్సవాన్ని బుధవారం ఉదయం వందలాది మందిభక్తుల సమక్షంలో వైభవంగా నిర్వహించారు. అంతకుముందు పల్లకి సేవ, కలశ ఊరేగింపు, ధ్వజారోహణం నిర్వహించారు. గురువారం తెల్లవారుజామున స్వామివారి రథోత్సవం, సాయంత్రం పాల ఉట్టి పగలకొట్టే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు

మాగనూర్: మండల పరిధిలోని కొత్తపల్లిలో శ్రీ ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమైయ్యాయి. బుధవారం ఉదయం పవన మహోత్సవం నిర్వహించగా మధ్యాహ్నం నుంచి జ్యోతుల కార్యక్రమం కనుల పండుగగా నిర్వహించారు. ఈ ఉత్సవాలు మూడు రోజులపాటు కొనసాగుతుందని మాజీ గ్రామ సర్పంచ్ తిమ్మప్ప తెలిపారు. గురువారం తెల్లవారు జామున రథోత్సవం, సాయంత్రం పాల ఉట్లు, సందేపురాళ్ల పోటీలు తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. సింగిల్ విండో చైర్మన్ వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ బంగి లక్ష్మి, మాజీ ఉపసర్పంచ్ అంజమ్మ, గ్రామపెద్దలు శంకర్, దేవరాజు, తాయప్ప, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఐదుగురి పేకాటరాయుళ్ల అరెస్ట్

మాగనూర్: మండలంలోని నేరడగంలో కొంత మంది పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు బ్లూకోర్టు పోలీస్ సిబ్బంది ఆ ప్రదేశానికి చేరుకొని పేకాట ఆడుతున్న ఐదుగురి వ్యక్తులను పట్టుకొని వారి నుంచి రూ.1500 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారిపై ఎస్ఐ అబ్దుల్ ఖాదర్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

సేవా కార్యక్రమాల్లో ముందుండాలి



చలివేంద్రంలో తాగునీటిని అందిస్తున్న టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు

నారాయణపేట రూరల్: సామాజిక సేవా కార్యక్రమాలు చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆర్టీసీ డీఎం లక్ష్మిసుధ, టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం పట్టణంలోని జై భవాని ఫ్రూట్ మర్చంట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తన తండ్రి కీశే శివసింగ్ జ్ఞాపకార్థం వారి కుమారుడు చందుసింగ్ సొంత డబ్బులతో ప్రయాణికుల దాహార్తిని తీర్చడం కోసం చలివేంద్రం ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. అనంతరం వారిని శాలువాతో సన్మానించారు. ఏఎస్ఐ ఆంజనేయులు, ఆర్టీసీ ఎంఎఫ్ చందునాయక్, రాజేష్‌కుమార్, ఆవుటి రాజశేఖర్, బాబు, శ్రీనివాస్, లింగం, పాషా పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలతో అప్రమత్తంగా ఉండాలి



ఆసుపత్రిలో వైద్యసిబ్బందికి అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

ఆత్మకూర్: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి వద్ద బుధవారం సిబ్బంది విన్యాసాలు ప్రదర్శించారు. ప్రమాదం సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ సందర్భంగా స్టేషన్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ప్రజలు ప్రమాదాల బారిన పడినప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈనెల 20వ తేదీ వరకు ప్రధాన కూడళ్ల, గ్రామాల్లో ప్రదర్శనలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. అనంతరం వారోత్సవాల కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది సంజీవరెడ్డి, రాముడు, సందీప్ రెడ్డి, భానుచందర్‌రెడ్డి, వెంకటనర్సయ్య, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఎద్దుల బండ్ల గిరక పోటీలు

ఆత్మకూర్: ఉమ్మడి జిల్లా ఎద్దులబండ్ల గిరక లాగుడు పోటీలను మండలంలోని మూలమళ్లలో వైభవంగా నిర్వహించారు. బుధవారం రాత్రి గ్రామంలోని ఆలయ ప్రాంగణంలో రైతుల ఆధ్వర్యంలో నిర్వహించిన గిరక పోటీల్లో 23 ఎద్దుల జతలు పాల్గొన్నాయి. అత్యంత ప్రతిభ కనబర్చిన వారికి నగదు, షీల్డును రాష్ట్ర గీతకార్మిక డిపార్ట్‌మెంటు చైర్మన్ కేశం నాగరాజుగౌడ్ అందజేశారు.